మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



## పదికి పదిలమైన ప్రణాళికతో..

# పరీక్షలకు సన్నద్ధం

- విద్యార్థుల్లో నెలకొన్న సమస్యలు, భయాందోళనలు పోగొట్టేలా అవగాహన కార్యక్రమాలు
- విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు
- 10/10 సాధించిన విద్యార్థులకు ప్రోత్సహాకలు
- పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాల కోసం విద్యాశాఖ కసరత్తు



విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరీక్షిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్ (ఫైల్)

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** పదో తరగతి పరీక్షలు వస్తున్నాయంటేనే విద్యార్థుల్లో ఏదో భయాందోళన. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ముందు నుంచే ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవడం వల్ల ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడంతోపాటు మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవడానికి వీలుంటుంది. ఈ దిశగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డీఈఓ రమేష్ కుమార్ జిల్లా వ్యాప్తంగా పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో చర్చించి ఉత్తీర్ణత శాతం పెంచేలా ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించాలనే అంశాలపై సమీక్షా సమావేశాలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సాహాన్నిస్తూ సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాలల సందర్శన సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో 10/10 సాధించిన విద్యార్థులకు మొబైల్ ఫోన్లను అందజేస్తానని కలెక్టర్ సైతం విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. విద్యార్థుల్లో నెలకొన్న సమస్యలు, భయాందోళనలు పోగొట్టేలా పలు అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. తల్లిదండ్రులతో సమావేశం ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల బాధ్యతను విద్యార్థులకు ఇంటి వద్ద చదివేందుకు వాతావరణం కల్పించాలని వారికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాయంత్రం వేళలో వివిధ రకాల వేరుశెనగ, పప్పు దినుసులతో కూడినబలవర్ధకమైన స్నాక్స్‌ను అందజేయడంతో విద్యార్థులు వందశాతం లక్ష్యం ఛేదించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు టీశాట్, డిజిటల్ మాధ్యమాల్లో టీశాట్, డిజిటల్ మాధ్యమాల ద్వారా పరీక్షలపై అవగాహనకల్పిస్తూ సందేహాలను నివృత్తి చేస్తున్నారు. విద్యార్థులు సమయపాలన, ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధమయ్యేలా చేయడం, పరీక్షలంటే భయపడటం కాకుండా, బాగా చదివిన వాళ్లు, తప్పనిసరిగా బాగానే రాస్తారని, విద్యార్థులందరూ విజయం సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు అవగాహన, ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ ఉపాధ్యాయులు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ప్రతిరోజు జిల్లాలోని ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ 100 శాతం ఉత్తీర్ణత పై దిశానిర్దేశం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు డీఈఓ కాంప్లెక్స్ సమావేశాలు, పాఠశాలలను సందర్శిస్తూ పదో తరగతి విద్యార్థులతో తరచూ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం, సత్ఫలితాలను పొందేలా పక్క ప్రణాళికలు అమలు చేస్తున్నారు. రోజువారీగామాదిరి పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు వార్షిక పరీక్షలకు సంసిద్ధం అవుతున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి సబ్జెక్టుల వారిగా ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నారు. మార్చి నెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చిమాసం 21 నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. 100శాతం ఫలితాల సాధనకు కార్యక్రమాలు విద్యా సంవత్సరం ఆరంభం నుంచే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జనవరి నెలాఖరు వరకు సిలబస్ పూర్తి చేశారు. సెప్టెంబర్ 10వ తేదీ నుండి ప్రత్యేక తరగతులతో వ్యక్తిగత శ్రద్ధ వహించి మార్గదర్శనం చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ, నిత్యం ఉదయం8:00 నుంచి 9:00 గంటలవరకు, సాయంత్రం 4:15 నుంచి 5:15 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. స్థాయిల వారీగా విద్యార్థులను సమూహాలుగా విభజించి, రోజువారి లక్ష్యాలతో బోధించాలని, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులను దత్తత తీసుకొని నిత్యం తల్లిదండ్రులకు ఫోన్‌చేసి విద్యార్థులు చదివేలా బాధ్యత తీసుకోవాలని, ప్రత్యేక తరగతుల నిర్వహణ ద్వారా ప్రతి రోజూ సాయంత్రం ప్రత్యేక తరగతిలో విషయాన్ని వివరించడం, అవగాహన కల్పించడం, మరుసటి రోజు ఉదయాన్నే స్లిప్ టెస్ట్ నిర్వహించి మూల్యాంకనం చేసి విద్యార్థుల తప్పులను సరిదిద్దాలని సూచిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. మెరుగైన సాధనే లక్ష్యంతో గతంలో పాఠ్యాంశాలను బోధించనప్పటికీ ప్రత్యేక తరగతులు నిర్వహించడం వల్ల పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులకు వివరిస్తూనే లక్ష్య సాధనకు అడుగులు వేస్తున్నారు. దీంతో పరీక్షలకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామనే మాటతో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ప్రభుత్వపాఠశాలల ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరిస్తూ ఉపాధ్యాయులు బోధిస్తూ అలాగే పరీక్ష పేపర్లు ఏ విధంగా వస్తాయో, ముఖ్యమైన ప్రశ్నలకు జవాబు లును చెబుతూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు పాఠశాలలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పరీక్షలకు హాజరయ్యే వివరిస్తున్నారు.

### సబ్జెక్టుల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తున్నాం..

**-యస్.కే స్టెల్లా, ఆంగ్ల ఉపాధ్యాయురాలు, మన్ననూర్**

ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలని బోధిస్తున్నాం. అలాగే పరీక్ష పేపర్లు ఏ విధంగా వస్తాయో, ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులును చెబుతూనే ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పరీక్షలపైన భయాన్ని పోగొట్టి విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా హాజరు కావాలో వివరిస్తూనే, సబ్జెక్టుల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించి, పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులతో కృషి చేస్తున్నాం

### వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

**-డీఈఓ ఏ.రమేష్‌కుమార్**



పరీక్షా పత్రాలను అవగాహన చేసుకొని ప్రణాళికాబద్ధంగా చదవాలి. చదివిన విషయాలను రివిజన్ చేసుకోవాలి. ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పదో తరగతి పరీక్షలో సబ్జెక్టుకు 80మార్కులకు ఒకే పేపర్ నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటికే నిర్వహించిన మాదిరి పరీక్షా పత్రాలను అధ్యయనం చేస్తూ ప్రణాళికబద్ధంగా విద్యార్థులు సిద్ధం కావాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి వందశాతం ఫలితాలు సాధించాలి. శ్రమ నీ ఆయుధం.. అయితే విజయం మీ బానిస అవుతుంది.

## రైతులను బెదిరిస్తే ఊరుకోను..



దీక్షకు మద్దతుగా మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

- పరిహారం అడిగితే ఎమ్మెల్యేకు కోపం ఎందుకు?
- రూ.26 లక్షల ప్యాకేజీ ఇచ్చి మాట నిలుపుకోవాలి
- పరిహారం ఇచ్చాకే ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టాలి
- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
- ఉదండాపూర్ రైతుల దీక్షలకు ఎంపీ సంఘీభావం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జడ్చర్ల, ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:** ప్రాజెక్టు కోసం తమ పొలాలను తీసుకుంటే రైతులు పరిహారం అడగొద్దా.. న్యాయంగా పరిహారం ఇవ్వకుండా రైతులను బెదిరించడం ఎంతవరకు సమంజసమని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం ఉదండాపూర్‌లో ఎంపి పర్యటించారు. పరిహారం కోసం రైతులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి రైతుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. పరిహారం అడిగితే బెదిరిస్తున్నారని, వేధిస్తున్నారని ఎంపీ అరుణమ్మతో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. నిర్వాసితులకు పరిహారం వన్‌టైం చేశాకే పనులు మొదలు పెట్టాలని రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి అరుణమ్మ అల్టిమేటం జారీ చేశారు. అప్పటివరకు రైతుల పక్షాన నేనుంటాని భరోసానిచ్చారు. ఈ ప్రభుత్వానికిచిత్తశుద్ధి ఉంటే వెంటనే పరిహారం చెల్లించాలని, ఎప్పుడో పదేళ్లనాటి లెక్కల ప్రకారమే పరిహారం ఇస్తామంటే ఊరుకునేది లేదన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి యువకుడిని లబ్దిదారుడిగానే పరిగణించాలన్నారు.

**బెదిరిస్తే ఊరుకోను..**

ప్రాజెక్ట్ కోసం ఇచ్చిన భూములకు పరిహారం అడిగితే బెదిరిస్తారా..?పార్టీల వారీగా పరిహారం ఇస్తామంటే ఇదెక్కడి న్యాయమంటూ ఎంపీ ఫైర్ అయ్యారు. ప్రభుత్వం పరిహారం చెల్లియించామంటే ఎమ్మెల్యేకు కోపం ఎందుకని ప్రశ్నించారు. ఉదండాపూర్ రైతుల ధర్నాకు ఆటంకం కలిగిస్తే ఊరుకోనని స్పష్టం చేశారు. పై అధికారుల ఒత్తిడితోనే, ఎమ్మెల్యే ఆదేశాలంటూ భగ్నం చేయాలని చూస్తే సహించనని పోలీసులకు సూచించారు. రైతులు ఏ పనులను అడ్డుకోవడం లేదు, తమ డిమాండ్ల కోసం ధర్నా చేస్తున్నారని తెలిపారు.

**ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి ....**

ఉదండాపూర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పరిహారం ఇవ్వాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఒక్కొక్కరికి 26 లక్షల ప్యాకేజీ అనిఇస్థామన్న మాట నిలుపుకో వాలన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వాళ్ళ ముఖ్యమంత్రి దగ్గరికెళ్లి మాట్లాడాలని, ఉదండాపూర్ రైతులకు న్యాయం చేయాలన్నారు. తాను పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రికి ఈ పాలమూరు రైతుల కష్టాలు కనిపిస్తలేవా అని ప్రశ్నించారు. ప్రాజెక్టల పేరుతో హడావుడి కాదు దమ్ముంటే పరిహారం చెల్లించాలన్నారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఉదండాపూర్ రైతులను తన కార్యాలయానికి పిలిపించుకొని మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. నాయకులు పర్సంటెజీల కోసం పాకులాడొద్దని హితవు పలికారు. ప్రాజెక్ట్ అంచనా వ్యయం పేరుతో కాంట్రాక్టు వ్యయం పెంచొచ్చు కానీ పరిహారం ఎందుకు పెంచరని ప్రశ్నించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, మహబూబ్‌గర్ జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎడ్లబాలవర్ధన్‌గౌడ్, సాహితీరెడ్డి, అమర్నాథ్ గౌడ్, వెంకట్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 1500 కిలోల బెల్లం, 50 కిలోల పటికి పట్టివేత



**కల్వకుర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నాటు సారా తయారుకు ఉపయోగించే నల్లబెల్లాన్ని ఆదివారం ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్‌బీటీం బృందం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంగురు మండలంలోని లోని తిరుమలగిరి తండాలో పట్టుకున్నామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్‌బీటీం బృందం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వంగూర్ మండలం తిరుమలగిరి తండాకు నల్లబెల్లాన్ని హైదరాబాదు నుంచి తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సీఎఫ్‌బీ బృందం సీఐ భిక్షారెడ్డి, ఎస్‌ఐ బాలరాజు సిబ్బంది కలిసి ఆదివారం ఉదయం మాటువేసి పట్టుకున్నామన్నారు. ఈ బెల్లం హైదరాబాదు నుంచి కల్వకుర్తికి వెళ్తున్నటువంటి వాహనాన్ని గుర్తించామని, ఈ వాహనంలో 1500 కిలోల నల్ల బెల్లం, 50 కేజీల ఆలం, 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుల వద్ద నుంచి 2 మొబైల్స్, అశోక్ లీలాండ్ వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన వారిలో రమేష్, శ్రావణ్, లక్ష్మణ్, పర్వత్ అనే ముగ్గురు నిందితులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వాహనంతో పాటు నిందితులను కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు సిఐ బిక్షారెడ్డి తెలిపారు. మొత్తం విలువ బెల్లం, ఆలం, వాహనంతో కలిసి రూ.3.50 లక్షల మేరకు ఉంటుందని అంచనా వేశారు. బెల్లంను పట్టుకున్నటువంటి ఎస్‌టిఎఫ్‌బి బృందంను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి, ఎస్‌టిఎఫ్‌టిబి బృందం లీడర్ ప్రదీప్ రావులు అభినందించారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంత

● మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రప ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డిలతో కలిసి మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహణ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక దర్శనం కల్పించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, గౌసుద్దీన్, గొడుగు చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, ఆవఐలేను, మల్లారెడ్డి, గొడుగులక్ష్మయ్య, గంజి రమేష్, ఆంజనేయులు, వెంకటయ్య, యువజన నాయకులు వట్టపు కిషోర్, మార్చాల శ్రీనివాసులు, పలుస శ్రీకాంత్ గౌడ్, రాజు గౌడ్, రామకృష్ణ, రమేష్, అల్లుడు కృష్ణ, రాము గౌడ్, శరత్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అండగా ఉంటా..

- మీ కోసం ఎవరితోనైనా పోరాడుతా..
- గత ప్రభుత్వం చేసిన తప్పుకు నేను శిక్ష అనుభవిస్తున్నా
- నిర్వాసితులకు ముందునవన్నీ మంచి రోజులే
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



జలమండలిలో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అనిరుధ్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి16, ప్రభాతవార్త:** తాను ఎప్పుడూ ఉదండాపూర్ నిర్వాసితులకు అండగా నిలబడతానని, అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడినైనా అవసరమైతే వారి కోసం ఎవరితోనైనా పోరాడుతానని జడ్చర్లఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మీ సమస్య నా సమస్య అనుకొని పోరాడుతున్నా, గత ప్రభుత్వం చేసిన తప్పుకు నేను శిక్ష అనభవిస్తున్నా అని చెప్పారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ముందున్నవన్నీ మంచి రోజులేనని భరోసా ఇచ్చారు. ఉదండాపూర్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ఆదివారం హైదరాబాద్ లోని జలమండలి కార్యాలయంలో రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిర్వహించిన ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో అనిరుధ్ రెడ్డి పాల్గొని, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలను మంత్రికి, ఇతర అధికారులకు వివరించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలు, వారికి పునరావాస సహాయం పెంచాలనే విషయంగా తాను ఎమ్మెల్యే కాకముందు నుంచీ పోరాడుతున్నానని, ఎమ్మెల్యే అయ్యాక మొదటి అసెంబ్లీ సమావేశంలో కూడా ఈ సమస్య గురించే మాట్లాడానని గుర్తు చేసారు. ఉదండాపూర్ ప్రాజెక్టు పాలమూరు ప్రాజెక్టుకు గుండె వంటిదని ఇది పూర్తయితే దీని ద్వారా కుడి, ఎడమ కాల్వలకు నీళ్ల అందిస్తేనే 8లక్షల ఎకరాలకు నీళ్లఅందుతాయని గుర్తు చేసామన్నారు. పాలమూరు ప్రాజెక్టులో అందరికంటే ఎక్కువగా నష్టపోయింది ఉదండాపూర్, వల్లూరు గ్రామస్తులేనన్న విషయాన్ని మంత్రి ఉత్తమ్ కు వివరించానని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఒక టీఎంసీ పెంచి, ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.30 వేల కోట్లు పెంచుకుందని, ఆ సమయంలోనే ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పట్టించుకొని ఉంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమైయ్యేదని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. అప్పుడు ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పరిష్కరించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుకు ఇప్పుడు తాను శిక్ష అనుభవించాల్సి వస్తోందని అనిరుధ్ రెడ్డి వాపోయారు. పరిహారం మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేవని అంటే తాను అంగీకరించనని మరోసారి స్పష్టం చేసారు. డీజిల్ ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు చెప్తే వారికి వందల కోట్ల రుపాయల అంచనాలను పెంచి ఇచ్చిన సంఘటనలు అనేకం ఉన్నాయని, అలాగే రైతులకు నష్టం కలుగుతోందంటే వారికి ఇచ్చే పరిహారాన్ని పెంచడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావాలని అనిరుధ్‌రెడ్డి కోరారు. ఉదండాపూర్ నిర్వాసితుల పక్షాన నిలబడి తాను చేస్తున్న పోరాటం కారణంగా తనకు మంచి పేరు వస్తుందనే ఈర్ష్యతో రాజకీయ లబ్ధికోసం కొంత మంది వారిని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. అలాంటి వారి మాటలను నమ్మకూడదని హితవు చెప్పారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాతనే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ కింద నిర్వాసితులకు రూ. 42 కోట్లు విడుదల అయ్యాయని గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశం పూర్తిగా సానుకూల వాతావరణంలో జరిగిందని, ఉదండాపూర్ నిర్వాసితులకు ముందు వచ్చేవన్నీ మంచి రోజులేనని పేర్కొన్నారు.

## సమాజంలో మార్పు రావాలంటే పాలకులలో మార్పు రావాలి

- జనాభా నిష్పత్తి ప్రకారం కులాలకు న్యాయం చేస్తాం
- మరో విప్లవ చైతన్యం వస్తేనే హక్కుల సాధన సాధ్యమవుతోంది
- సగర శంఖారావ బహిరంగ సభలో రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సగర శంఖారావ సభలో అభివాదం చేస్తున్న జూపల్లి, ఈటెల, కూచకుళ్ల, శ్రీనివాస్‌గౌడ్, గోరటి వెంకన్న, జాజుల శ్రీనివాస్, పలువురు నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం కులాలకు న్యాయం చేస్తామని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం రాత్రి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ మైదానంలో సగర శంఖారావాన్ని నిర్వహించారు. సగర శంఖారావం బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హజరై రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కులగణన నిర్వహించారన్నారు. ఈ కులగణనలో జనాభా నిష్పత్తి ప్రకారం కులాలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సగరులను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చడానికి గతంలో జీఓలు వచ్చాయని, అవి కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. –మిగతా4లో..

## మత్తు పదార్థాల నిర్మూలనపై పోలీస్ జాగిలాలతో తనిఖీలు



పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మత్తు పదార్థాల నిర్మూలన గురించి పోలీస్ జాగిలాలతో ఆదివారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలాలతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, కొరియర్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకుసమాచారం ఇవ్వాలనిఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ కానిస్టేబుల్ శ్యామప్ప, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో చిరుత మృతి

**మద్దూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలంలోని మోమినాపూర్ డంపింగ్ యార్డ్ వద్ద అనుమానాస్పద స్థితిలో చిరుత మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు తీవ్ర గాయాలతో చిరుత మృతి చెందినట్లు స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారి లక్ష్మణ్ పోస్టుమార్టం చేసిన తర్వాత వివరాలు అందిస్తామని ఆయన తెలిపారు.

## మేళతాళాలతో నూతన ప్రతిష్టాపన విగ్రహాల ఊరేగింపు

**కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామంలో ఆదివారం సాయంత్రం మేళా తాళాలతో నూతనంగా ప్రతిష్టించే విగ్రహాల ఊరేగింపు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం నూతన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభం ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం భక్త బృందం, గ్రామస్తులు తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి కృప ఆశీస్సులు పొందాలని, భక్తులకు తీర్థ ప్రసాదాలు బోజన ప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు భక్త బృందం సభ్యులు తెలిపారు.

## రాజవాలి దర్గా అభివృద్ధికి కృషి చేస్తా



అమరచింత రాజవలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఖాదర్ గోరి

**అమరచింత, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** రాజవాలి దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఆల్ ఇండియా కృష్ణ మహేష్ బాబు సంఘం అధ్యక్షుడు ఖాదర్ గోరి అన్నారు. అమరచింత మున్సిపల్ కేంద్రం లోని వెలసిన హాజరత్ సయ్యద్ షావలి దర్గా కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదివారం రాజవలి దర్గా ఉర్సు ముగింపు సందర్భంగా ఆయన రాజవాలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అలాగే రాజవాలి దర్గా ఉర్సు ముగింపు సందర్భంగా గత 20 ఏళ్లుగా భక్తులకు అన్నదానం చేస్తున్న ఖాదర్ గోరిని రాజవాలి దర్గా ఉర్సు కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా కృష్ణ మహేష్ బాబు సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అందులో భాగంగానే ప్రతి ఏడాది రాజవాలి దర్గాలో భక్తులకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం అని ఆయన అన్నారు. అలాగే వచ్చే ఏడాది నుండి పేదలకు, వికలాంగులకు ఆర్థిక సహాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజవాలి దర్గా నిర్వాహకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** శనివారం జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. గద్వాల నియోజకవర్గంలోని ధరూర్, కేటీ దొడ్డి, గట్టు మండలాల పరిధిలోని గ్రామాలలో జరిగిన సుమారు 40 వివాహ వేడుకలులో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూ వరులను అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ, నూతన వస్త్రాలు బహుకరించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హనుమంతు, గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, సుదర్శన్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, రఘు రాజ్‌గౌడ్, వీరన్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, గట్టు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మహబూబ్, దర్శల్లి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, గట్టు సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్, కేటీ దొడ్డి మండల సీనియర్‌నాయకులు ఉర్కుందు, నవీన్ కుమార్ రెడ్డి, ఆంజనేయులు, భగవంతు, రంగారెడ్డి, యుగేందర్, వెంకటన్న, వీరేష్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




కొత్తకోటలో ఎంబి చర్చిలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

**కొత్తకోట, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 14వ వార్డులో గల ఎంబి చర్చి ఆవరణలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జనుంపల్లి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయగా మదునాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ అవకాశాన్ని కాలనీ వసూలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు మాజీ కౌన్సిలర్ పద్మ అయ్యన్న, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖాజ మైనోద్దీన్, సిఐటియు జిల్లా కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, మాజీ వార్డు సభ్యులు సుందర్ రాజులు, ఎంబి చర్చి ఫాస్టర్ మెన్నో సైమన్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాసులు, సంజీవ, దివాకర్, కరుణ కుమార్, నవీన్, ఆప్తమ్ డాక్టర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, ఆసుపత్రి మార్కెటింగ్ ఆఫీసర్లు రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడుగా జింక రవి ఎన్నిక

**అమరచింత, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం భవనంలో కుల పెద్దల సమక్షంలో సభ్యుల ద్వారా ఓటింగ్ పద్ధతి లో ఎన్నికలు జరిగాయి. శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడుగా జింక రవి, యాదవ సంఘం ఉపాధ్యక్షులుగా జీఎం విష్ణు యాదవ్, విజయ్ యాదవ్, శ్రీకృష్ణ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శిగా రాజు యాదవ్, సహాయ కార్యదర్శులు నరసింహ యాదవ్, రవి యాదవ్, కోశాధికారి కప్పల నాగరాజ్ యాదవ్ వీరితోపాటు ఆరు మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు



డ్రంక అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఏఎస్పై అంజిలయ్య అన్నారు. జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఆదివారం నారాయ ణపేట జిల్లా కేంద్రంలో ఏఎస్సై అంజిలయ్య ఆధ్వర్యంలో సాయంత్రం నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. పలు వాహనదారులకు బ్రీత్ అనలై జర్‌తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 06 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఏఎస్సై ఆంజిలయ్య మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహ నాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానాతో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

## గురుకుల మాదిరి పరీక్ష విజయవంతం

**ఆత్మకూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్లో ఆదివారం రోజు నిర్వహించిన గురుకుల ప్రవేశ మాదిరి పరీక్ష విజయవంతంగా కొనసాగింది. ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఆత్మకూర్ అమరచింత, మదనాపురం, చిన్నచింతకుంట మండలాలకు చెందిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష కోసం సన్నద్ధమయితున్న తరుణంలో ఆత్మకూరులోని లిటిల్ ఫ్లవర్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశ మాదిరి పరీక్షలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రభుత్వ, ప్రైవేట పాఠశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ఆత్మకూరు మండలంలోని ఒట్లపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలలు చెందిన నలుగురు విద్యార్థులుప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకోగా ఆత్మకూరు మండల విద్యాధికారి బాలరాజు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడమే కాకుండా పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణతసాధించేందుకు ఆత్మకూరు మండలవిద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టుల పంపిణీ



విద్యార్థులకు కరాటే బెల్టులు అందజేస్తున్న నాయకులు

**కొత్తకోట, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వం పాఠశాల ఆవరణంలో థైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. దానిలో భాగంగా కొత్తకోట పాలెం, కనిమెట్ట, అగ్రహారం, మోజర్ల గ్రామానికి చెందిన విద్యార్థులు మొత్తం 249 మంది పాల్గొని జిల్లాలోనే మొట్ట మొదటి సారిగా 249 మందికి టెస్టులు నిర్వహించడం ఇదే మొదటిసారి అని కోచులు రవి, శివ శంకర్, పరశురాం సీనియర్ మాస్టర్స్, నరేష్ నాయుడులు తెలిపారు. ఈ టెస్టులో ప్రతిభ చాటిన విద్యార్థులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ బి.ప్రశాంత్, కొత్తకోట టౌన్ ఎస్సై ఆనంద్, మాజీ జెడ్పిటిసి ,పి జె బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, బోయోజ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ బి.శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పెంటన్న యాదవ్, పై నరేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సంతోష్, గౌతమ్, శివయ్య, యాదగిరి, కురుమూర్తి, అంజి, రాము అరవిందు, వెంకటేష్ చేతుల మీదుగా బెల్టులు అందజేశారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని విమర్శించే స్థాయి సిఎం రేవంత్ రెడ్డికి లేదు



విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు

**గద్వాల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి మొన్న మాట్లాడుతూ ప్రధాని మోడీ కులాన్ని ప్రస్తావిస్తూ మోడీ అగ్రకులాలకు చెందిన వ్యక్తి అతడు కన్వర్ట్ బీసీగా మారాడు అని చెబుతూ మీరు విమర్శించడం మీ తెలివి తక్కువ తనానికి నిదర్శనమని బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్రారెడ్డి, డీకే స్నిగ్ధ రెడ్డిలు సిఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్వర్ట్ అనే పదానికి సిఎం రేవంత్ రెడ్డి అర్థం తెలుసు కోవాలన్నారు. బీసీలలో వేల సంఖ్యలో కులాలు ఉన్నాయి. మీరు గుజరాత్‌లో ఉన్న కులాలను కొన్ని మీ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నో కులాలను వర్గీకరణ పేరుతో మారుస్తూ కులాల కుంపటి రాజేసి ఆఅగ్గిలో చలికాచుకున్న ప్రభుత్వాల్లో మొట్టమొదటి ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అన్నారు. 2001 లో గుజరాత్ సిఎం గా మోడీ తన కులాన్ని బీసీ లో చేర్చిండు అని చెప్పున్న రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే తన కులాన్ని బీసీ లో చేర్చడానికి అవకాశం ఉంటుందా అని బీజేపీ నాయకులు ప్రశ్నించారు.1994 లోనే గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే ఆ కులాన్ని బీసీ లో చేర్చాలని చట్టబద్ధత తెస్తే దానిని కేంద్ర ప్రభుత్వకు నివేదిక పంపిస్తే అది పూర్తి చేసిన తరువాతనే 2001 లో తను ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు అది అమల్లోకి వచ్చింది తప్పాదింట్లో మోడీ పాత్ర ఎంతుందో మిరే చెప్పండన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మేలర్ అన్నారు. ఒక కులానికి చట్టబద్ధత కల్పించాలన్న వారి రిజర్వేషన్లు సరిచేయలన్న, వారికి ఏబీసీడీలో మార్చలన్న ఎంత తతంగం ఉంటుందో మీకు తెలియదా అన్నారు. ముదిరాజ్‌లను ఏ క్యాటగిరిలో చేర్చాలని ,బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న వారి డిమాండ్‌ను, కురువలను మాదాసి కురువలుగా మార్చలన్న డిమాండ్‌ను కానీ 30 ఏళ్ల మందకృష్ణ మాదిగ పోరాటాన్ని కానీ వీరందరి డిమాండ్ ను ఇప్పుడు మీరు ముఖ్యమంత్రి గా వున్నారు కదా మీచేతిలో పని కదా వారి డిమాండ్ లన్ని తీర్చేయ్యండన్నారు. వీటన్నింటికి రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా కావాలి అనే అంశం మీకు తెల్వద అని నిలాదీశారు. ఆబ్దుల్ కలాం ను భారత రాష్ట్రపతిని ఒక దళితుడు అయిన రామ్‌నాథ్ కివింద్‌ను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీదే అన్నారు. ఎస్టీ వర్గానికి సంబంధించిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతి ని చేసిన ఘనత బీజేపీ అన్నారు. ఇంకొక్కసారి నరేంద్రమోదీ పై కానీ బీజేపీ ప్రభుత్వం పై కానీ అనవసరంగాఅవాకులు, చెవాకులు పేలితే రాష్ట్రం అగ్ని గుండంగా మారుతుంది తస్మాత్ జాగ్రత్త రేవంత్ అని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీకి పోటీ చేసినఅభ్యర్థి బలిగేరా శివారెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెపి సీనియర్ నాయకులు బండలవెంకటరాములు, డబ్బిలేటి నరసింహ, తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

◆ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సి.రాజు



మాట్లాడుతున్న తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సి రాజు

**అమరచింత, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి, సి. రాజు డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల పోరాట ఫలితంగా 1996 లో కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిన కార్మికులకు రావలసిన సంక్షేమ ఫలాలు రావడంలేదని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ప్రసూతి, మరణం, పెండ్లి క్లెయిమ్స్ కోసం దరఖాస్తులు చేసుకున్న అధికారులు పరిష్కరించడం లేదని ఆయన అన్నారు.కార్మిక సంక్షేమ బోర్డులో నిధులు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర రంగాలకు కేటాయించడం భవన నిర్మాణ కార్మికులను మోసం చేయడమేనని ఆయన అన్నారు. అలాగే కార్మిక సంక్షేమ బోర్డులో సిబ్బంది కొరత ఉండటం వల్ల భవన నిర్మాణ కార్మికుల పనులు పెండింగ్లోఉన్నాయని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని వెంటనే ప్రభుత్వం సిబ్బందిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అమరచింత మండల ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా జిల్లాని, కార్యదర్శి మన్యం, వీరితో పాటు11మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సామేలు, సత్యనారాయణ, మస్తులమని, విజయ్, నరసింహ ,మురళి, రాజు, సుధాకర్, నాగరాజు, కురుమన్న పాల్గొన్నారు.

## బడ్జెట్ తీసుకురాని మంత్రులు రాజీనామా చేయాలి

◆ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్




మాట్లాడుతున్న నాయకులు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణకు బడ్జెట్ తీసుకురాని మంత్రులు, ఎంపీలు రాజీనామా చేయాలనీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని అరుంధతి భవన్‌లో కేంద్ర బడ్జెట్ వివిధ రంగాలపై ప్రభావం అనే అంశంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 25, 26 సం॥ బడ్జెట్లో 50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్ పెట్టి శ్రామిక వర్గాలకు రైతు వ్యవసాయ కూలీలకు మధ్యతరగతికి శఠగోపం పెట్టిందని,సామాజిక తరగతులైన దళిత గిరిజన మైనార్టీ వెనుకబడిన తరగతులకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపిందని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 18, 19 తేదీల్లో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిరసనలు ఆందోళనలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. రైతాంగానికి కూడా బడ్జెట్లో ఉపశమనం లేదని, మద్దతు ధర,సబ్సిడీ,రుణమాఫీకి ఊరట లేదని,13 నెలలుపోరాడిన ఫలితంగా నల్లచట్టాలను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం ఆకలి చావులు పెంచే రకంగా బడ్జెట్ ఉందని ఆయన విమర్శించారు. 8 మంది ఎంపీలను గెలిపించిన రాష్ట్రానికి మొండి చేయి చూపిన ఎంపీలు మంత్రులు రాజీనామా చేయాలని ఆయనడిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకుబడ్జెట్లో ఏమాత్రం న్యాయం జరగలేదని పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా రాలేదని, రైల్వే లైన్ల ఏర్పాటు గాని కొత్త ప్రాజెక్టులకు గాని మోక్షం లేదని బడా కార్పొరేట్లకు 22 శాతం పన్నులు విధించి, ఉద్యోగ కార్మికులపై 30 పనులు వేయడం అంటే బిజెపి యొక్క నైజము కనబడుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ఆమ్మోద సిపిఎం హర్షిస్తుందని, రైతు భరోసా తక్షణం విడుదల చేయాలని. ఇందిరమ్మ ఇళ్లకు అధిక బడ్జెట్ కేటాయించాలని, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానం అమలు పరచాలని, బీసీ జనాభా తగ్గింపువిషయములో స్పష్టతనివ్వాలని, సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ మాట్లాడారు, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ ,వెంకట్ రాములు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ప్రముఖ న్యాయవాది బెఖ్యం జనార్దన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లెగోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, బిచంద్రకాంత్, వి పద్మ, వివిధ ప్రజాసంఘాల నాయకులు తిమ్మప్ప, హనుమంతు, ఆది లక్ష్మయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్‌కిషన్ సన్మానించారు.

## మాలధారణ చేపట్టడం పూర్వజన్మ సుకృతం

◆ భీష్మ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్‌రెడ్డి



పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న భీష్మ ఫౌండేషన్ చైర్మన్ డా. రాజ్‌కుమార్‌రెడ్డి

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** మాలధారణ వేయడం పూర్వజన్మ సుకృతమని గురుస్వామి శివ, భీష్మ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలో శివస్వాముల మహా పడి పూజ కార్యక్రమం గురుస్వాముల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. మహా పడిపూజ కార్యక్రమానికి భీష్మ ఫౌండేషన్ చైర్మన్ డా. రాజ్ కుమార్‌రెడ్డి హాజరై స్వామివారి దర్శించుకున్నారు. ఉదయం 11 గం.ల నుండి ప్రారంభమైన మహా పడిపూజ సాయంత్రం వరకు కొనసాగింది. గ్రామంలోఉదయంనుండి సాయంత్రం వరకు శివ నామ స్మరణతో మారు మోగింది. మహా పడిపూజ కార్యక్ర మంలో పాల్గొన్న గురుస్వాములకు శాలువాతో సన్మానించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు భీష్మ ఫౌండేషన్ చైర్మన్ కె. రాజ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలన్నారు. నిత్యం దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలు చేపట్టడంతో పాటు పాడిపంటలు సుఖశాంతులతో ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. నియమ నిష్టలతో దీక్ష చేపట్టిన శివ స్వాములు దీక్ష పూర్తి చేసిన తర్వాత ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా చేపట్టి దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. భక్తితో ఏదైనా సాధించవచ్చని భక్తి భావన అలవర్చుకోవడంతో పాటుసేవా దానగుణంకలిగి ఉండాలని అన్నారు. దీక్ష చేపట్టిన స్వాములు పరమశివుడి దర్శనం కోసం శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్ర తరలి వెళ్తారని వారి దీక్ష దివ్యంగా జరగాలని ఆకాంక్షించారు. దైవ మార్గంతోనే మానవునికి ముక్తి లభిస్తుందని దైవచింతన అలవర్చుకోవడం భవిష్యత్ తరాలకు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, గురు స్వాములు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి పదవ వార్షికోత్సవాలు



వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**మద్దూర్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు పట్టణ కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి పదవ వార్షికోత్సవాలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన, పల్లకి సేవ చేయడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ చైర్మన్ కటకం విజయ్ కుమార్, కటకం కృష్ణయ్య,, రవికుమార్, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ రాజయ్య, గుబ్బ శ్రీనివాస్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది మన ప్రభుత్వమే..

బిఆర్ఎస్ క్యాలండర్ ఆవిష్కరణలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ పార్టీకే పట్టం కడతారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జోశ్యం చెప్పారు. జడ్చర్లలోని తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర క్యాలండర్, డైరీనీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు పథకాలు సమయానికి అందాయని గుర్తు చేశారు. జడ్పీ మాజీ చైర్మన్ కొడుగల్ యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ నాయక్, ఇంతియాజ్ ఖాన్, చైతన్య, శ్రీకాంత్, నాగిరెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

## మట్టి మాఫియా దౌర్జన్యాన్ని అరికట్టాలి

అఖిల పక్ష ప్రజాసంఘాల నాయకులు



విలేకరులతో మాట్లాడుతున్న అఖిల పక్ష నాయకులు

**గద్వాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఏల్కూర్ రంగన్న పై పెద్దపల్లి అజయ్, ఆయన అనుచరుల దౌర్జన్యాన్ని అఖిల పక్ష నాయకులు తీవ్రంగా ఖండించారు. మట్టి మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలో మట్టి మాఫియా దందాలు, అరాచక దౌర్జన్యాలు మితిమిరిపోతున్నాయన్నారు. మట్టి మాఫియా పై జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు బాయ్స్ హై స్కూల్ గద్వాల పట్టణం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అఖిల పక్ష నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎక్కూర్ గ్రామం లో మట్టి టిప్పర్ల సంఘటన దౌర్జన్యం జరిగిన సంఘటన లో పెద్దపల్లి అజయ్ పాత్ర ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. జిల్లా లో మట్టి, ఇసుక, భూకబ్జా రౌడియిజం ప్రజలను, భయభ్రాంతులను గురి చేస్తున్నాయని మండిపడ్డారు. దీని వెనుక అధికార పార్టీ ప్రజా ప్రతినిధి, పోలీసుల అండ దండలు పుష్కలంగా ఉన్నందున మాఫియా ఆగడాలు మితిమీరి పోతున్నాయని పేర్కొన్నారు. దీనిపైన కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ నిర్లక్ష్యం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే భూ కబ్జా, మట్టి మాఫీయా చేస్తున్న గుండాలపై రౌడ్ సీట్ కేసులు పెట్టడం తో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఏల్కూరు రంగన్న లాంటి ఉద్యమకారులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ కార్యదర్శి అంజనేయులు, సిపిఎం కార్యదర్శి వెంకట్ స్వామి, సీఐటీయూ నాయకుడు నర్సింహ, ప్రజా సంఘాల నాయకులు సుభాన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్ రాములు, బీఆర్ఎస్ నాయకులు ఆటో మక్బుల్, టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వినర్ ప్రభాకర్, దళిత సంఘం నాయకులు ఆర్. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివ స్వాముల మహా పడిపూజ

**మద్దూర్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో సోమవారం కాసు వాగు శివాలయం దగ్గర శివస్వాముల మహాపడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో శివదీక్ష తీసుకున్న శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని శివ దీక్ష సేవాసమితి సభ్యులు కోరారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

**మక్తల్, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో నారాయణపేట జిల్లాకు చెందిన 11 మంది క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. జిల్లాకు చెందిన కె.గాయత్రి, ఎన్. శ్రీలత, ఆర్. స్వప్న, పరుశురాములు, అరుణ, శ్రావణి, సురేష్, రాజేష్, రఘు, అఖిల, నవ్య శ్రీ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కాగా, ఈనెల 21 నుంచి 23 వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే పోటీల్లో పాల్గొంటారనిఆయన తెలిపారు. ఈ మేరకు ఆదివారం క్రీడాకారులనుమక్తల్ పట్టణంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సత్య ఆంజనేయులు, రమేష్ కుమార్, శ్రీలత, గాయత్రి, ఓబులేష్, శివకుమార్, తిప్పన్న, నర్సింహులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం



బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 24వ జాతీయ కరాటే కుంగ్ ఫు చాంపియన్ షిప్ 2025 పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రధానం చేశారు. మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి బికెఆర్ ఫౌండర్ బాలకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ రవికుమార్ యాదవ్, కొక్కులింగం, కరాటే మాస్టర్లు సలాం, సలీం సార్ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంకు శివస్వాముల పాదయాత్ర



**ధన్వాడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడ నుంచి శివస్వాములు ఆదివారంపాదయాత్ర వెళ్లారు. గంగామాత దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి ఇరుముడులు ధరించి పాదయాత్ర బయలుదేరారు. అదేవిధంగా త్రిలోకేశ్వర స్వామి దేవాలయం నుంచి సైతం శివస్వాములు పాదయాత్రగా వెళ్లారు వల్కే ఆనంద్, చెన్నప్పతో పాటుగా పలువురు పాద యాత్రగా వెళ్లిన వారిలో ఉన్నారు. అదేవిధంగా ధన్వాడ శ్రీభక్త మార్కేండేయ ఆలయంలోపూజలు నిర్వహించి శివస్వాములు ఇరుముడులు ధరించి కుంభమేళకు బయలుదేరి వెళ్లారు. 40 మంది శివ స్వాములు ప్రయాగ్‌రాజుతో పాటుగా జ్యోతిర్లింగాల దర్శనాలకు వెళ్లారు. కుటుంబీకులు శివస్వాములకు వీడ్కోలు పలికారు.

## ఆలయానికి సాహిత్యం పుస్తకాలు అందజేత



ఆలయానికి సాహిత్య పుస్తకాలు అందజేస్తున్న భూపాల్‌రెడ్డి

**ధన్వాడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ధన్వాడ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి మదన భూపాల్ రెడ్డి అనే వ్యక్తి సాహిత్యం పుస్తకాలు అందించారు. ఆదివారం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో భూపాల్‌రెడ్డి ఆలయ ధర్మకర్త నుండు నర్సిములుకు శివపురాణం, గురుచరిత్ర, మహాభరతం, భగవద్గీత, రామాయణం పుస్తకాలు అందించారు. అధ్యాత్మికత భావన పెంపొందింపజేయాలన్న సంకల్పంతో ఆలయానికి సాహిత్యం పుస్తకాలు అందించడం జరిగిందని భూపాల్‌రెడ్డి తెలిపారు.

# అగ్గికి హరిత మొక్కలు ఆహుతి



మంటలలో కాలిపోయిన హరితచెట్లు

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** చెట్లు మానవాళికి జీవనాధారం. అలాంటి చెట్లను తమ వ్యవసాయ పొలాల గట్లపై ఉన్న హరిత మొక్కలు పెరిగి వృక్షాలుగా మారుతున్న తరుణంలో రైతుల అజ్ఞానంగా కాల్చి బూడిద చేస్తున్నారు. చెట్ల వలన స్వచ్ఛమైన గాలి, సకాలంలో వర్షాలు కురవడంతో సమృద్ధిగా పంటలు పండుతాయి. అలాంటి చెట్లను ఇష్టారాజ్యంగా కోతకు గురవుతున్నాయి. మరోపక్క హరితహారం కింద రోడ్డుకిరువైపులా మొక్కలు నాటి వాటిని పరంక్షించి వృక్షాలుగా పెరుగుతున్న సమయంలో రోడ్డు ప్రక్కన ఉన్న వ్యవసాయ పొలాలలో పిచ్చి మొక్కలను కాల్చే క్రమంలో హరిత మొక్కలు అగ్గికి ఆహుతి అవుతున్నాయి. మండలంలోని నెల్లికొండి గ్రామ సమీపంలోరోడ్డుకు ఇరువైపులా వేసిన హరిత మొక్కలుపెరిగి చెట్లుగా మారుతున్న సమయంలోనేఅగ్గికి చెట్ల కొమ్మలన్నీ మాడిపోయాయి. ఇంత జరుగుతున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ సిబ్బంది కానీ హరిత చెట్లను కాల్చిన వారిపై చర్యలు తీసుకోలేదని విమర్శలు ఉన్నాయి. ప్రతి ఏటా వేసవి సమయంలో రోడ్డుకిరువైపులా మొక్కలను కాల్చివేస్తున్న పట్టించుకోకపోవడంవల్లనే ఇష్టారాజ్యంగా హరిత చెట్లు మంటలకు ఆవిరవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు హరిత చెట్లను పరిరక్షిస్తూనే మొక్కలను కాల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మొసలిని పట్టుకున్న సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు



వరి పొలంలో మొసలిని బంధిస్తున్న సాగర్ స్నేక్స్ సొసైటీ సభ్యులు

**పెబ్బేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామం సమీపాన మోడల నరసింహ వ్యవసాయ వరి పొలంలో బోరు ఆన్ చేయడానికి వెళ్లి వరి పొలంలో చూసిన భారీ మొసలిని చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురైన నరసింహ, గ్రామ యువకుడైన శివప్రసాద్ కు సమాచారం అందించారు. శివప్రసాద్ వెంటనే వనపర్తి జిల్లా కేంద్రంలో సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు, కృష్ణ సాగర్ కి సమాచారం ఇవ్వగా వెంటనే తన బృందంతోన మొసలి ఉన్న పొలం దగ్గరికి చేరుకొని ప్రాణాంతకమైన మొసలిని సహోపితమైన ధైర్య సాహసాలు ప్రదర్శించి పెద్ద తాళ్ల సహాయంతోనా బంధించడంతో గ్రామస్తులు ఒక్కసారిగా హర్ష హర్షధ్వనాలతో కృష్ణ సాగర్‌ని అభినందించారు. గ్రామప్రజలు మాట్లాడుతూ కృష్ణసాగర్ లాంటివారు ఒక దిక్కు ఉద్యోగం నిర్వహిస్తూనే మరోపక్క ఎన్నో సామాజిక సేవలు చేస్తూ జిల్లా ప్రజల్ని కాపాడుతూ ఎన్నో సహోపితమైన సాహసాలు ప్రదర్శించడం ఇటు సామాజిక సేవలో వనపర్తి జిల్లా ప్రజలకు ఎంతో మేలుచేస్తున్నారని కృష్ణసాగర్‌కి గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు చిలుక కుమార్ సాగర్, గోపాల్ యాదవ్ ,దేవేందర్, గొబ్బూరి రాజు, సాగర్, పోలీస్ సిబ్బంది కర్ణాకర్‌గౌడ్, కురుమయ్య, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

# మహా మండప నిర్మాణానికి సర్వే



మహా మండప నిర్మాణానికి సర్వే చేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడికి ప్రతిరూపంగా కొలువబడుతున్న శ్రీకురుమూర్తి స్వామి ప్రధానాలయం ముందు మహా మండప నిర్మాణానికి ఆదివారం సర్వే నిర్వహించారు. కొండపై గల ధ్వజస్తంభం సమీపంలో మహా మండప నిర్మాణానికి అనువైన స్థలంపై సర్వేచేయడం జరిగిందని దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో భక్తులు ఊహించిన విధంగా ప్రధానాలయం సరికొత్త హంగులతో నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈయన వెంట పాలక మండల సభ్యులు భాస్కరాచారి , ఆలయ సిబ్బంది ఉన్నారు.

# మద్దూర్ బస్టాండ్‌లో అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

■ పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



మద్దూరు బస్టాండ్‌లో అపరిశుభ్రంగా కనిపిస్తున్న మరుగుదొడ్లు

**మద్దూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ బస్టాండ్‌లో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. బస్టాండ్‌లు ప్రయాణికులకు ముఖ్యమైన కేంద్రాలు. అయితే మద్దూర్ బస్ స్టాండ్‌లలో మరుగుదొడ్ల పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. అపరిశుభ్రత, నీరు లేకపోవడం, దుర్వాసన వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. అపరిశుభ్రమైన మరుగుదొడ్లు వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా, జ్వరం, అతిసారం వంటి జీర్ణవ్యవస్థ సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ప్రజా రవాణా వ్యవస్థలో భాగంగా మరుగుదొడ్లు ప్రాథమిక సౌకర్యం. ఈ సౌకర్యం లేకపోవడం అపరిశుభ్రంగా ఉండటం ప్రజలకు అసహనంగా అనిపిస్తుంది. ముఖ్యంగా ఈ మరుగుదొడ్లకు నీరు సౌకర్యం లేదు కాబట్టి నేను శుభ్రం చేయలేకపోతున్నానాని అక్కడున్న వర్కర్ చెప్తున్నారు. కావున అధికారులు స్పందించి మద్దూర్ బస్టాండ్‌లో ఉన్నటువంటి మరుగుదొడ్లను శుభ్రం చేయించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డుపైనే మురుగు నీరు, చెత్త

**పెబ్బేరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో 11వ వార్డులో చేపల మార్కెట్ రోడ్డులో నిత్యం రద్దీగా ఉండే గల్లి అండర్ డ్రైనేజీ నిర్మించారు. కానీ దానిలో చెత్త పేరుకపోవడం వల్ల మురుగు నీరు రోడ్డు పైన ప్రవహిస్తుంది. దానికి తోడు చెత్తాచెదారం వేయడంతో రోడ్డు ఇబ్బందికరంగా ఉందని, దానివల్ల దోమలు రావడం వలన జ్వరాలు వచ్చే ప్రమాదం ఎక్కువైందని కాలనీవాసులు తెలియజేశారు. దీన్ని త్వరగా మున్సిపల్ అధికారులు క్లీన్ చేసి రోడ్డు శుభ్రపరచాలని, దోమలు రాకుండా నిత్యం మోరీలను క్లీన్ చేయాలని కాలినివాసులు తెలియజేశారు.



రోడ్డుపైన ప్రవహిస్తున్న మురుగు నీరు, చెత్త

# మహిమలు కల్గిన భూత్పూర్ ఆదిచింతలా మునిరంగస్వామి

- భూత్పూర్‌లో వెలసిన మహిమాన్విత మునిరంగడు
- వేల సంఖ్యలో భక్తుల తాకిడి.. తరలిరానున్న పలు జిల్లాల భక్తులు
- నేటి నుంచి మునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)
- 17నుంచి 24 వరకు వారం రోజుల పాటు జాతర మహోత్సవాలు



భూత్పూర్‌లో వెలసిన శ్రీమునిరంగస్వామి ఆలయ ముఖద్వారం

**భూత్పూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** ఆదిదేవుడైన శ్రీమహావిష్ణువు కలియుగంలో మహిమ చూపిన మానవవతారమే ఆదిచింతలా మునిరంగ స్వామి. కలియుగంలో భూభారాన్ని మోయలేక పోతున్నానని, మానవుని పాపాలు భరించలేక పోతున్నానని, జగద్రక్షుడువైన నీవే రక్షించాలని వైకుంఠవాసుడైన శ్రీమన్నారాయణుని భూదేవి వేడుకుందట. భూదేవి కోరిక మేరకు కలియుగంలో తాను ఆడితప్పని గొప్ప విష్ణుభక్తుడైన హరి దాసుడైన తిరుమలాస్వామి-తోడలక్ష్మిదేవీలకు ఆదిచింతలా మునిరంగడను పేరుతో కుమారుడిగా జన్మించి పాపాత్ముల్ని శిక్షించి కొంత భూ భారాన్ని తగ్గిస్తానని శ్రీమహావిష్ణువు భూమాతకు అభయమిస్తాడట. ఏటిగడ్డ నలచక్రాపురంలో చింతలా మునిరంగడుగా అవతరించి పాప భారాన్ని తగ్గిస్తానని ఆదిదేవుడైన శ్రీమహావిష్ణువు భూదేవికి అభయమిస్తాడట. ఏటిగడ్డ నలచక్రాపురంలో నిష్ఠాగరిష్ఠుడు,. బ్రాహ్మణుని శాపం వల్ల తిరుమలాస్వామి సోదరుడు పెద్దతిరుమలా స్వామి తన ఆరుగురు అన్నతమ్ముల్ని అడువులకు వెల్లగొడతాడట. చివరివాడైన తిరుమలాస్వామి అతనిభార్య తోడలక్ష్మిదేవిలను అడువుల పాల్జేస్తాడట. నిండు గర్భిణి అయిన తొడలక్ష్మిదేవి అడవిలో సాలు చింతల్లో పురుటినొప్పులతో బాధ పడుతుండగా తమ్ములపెద్ది కాన్పు చేసి తిరుమలాస్వామి-తోడలక్ష్మమ్మలకు ఉపకారం చేసిందట. అప్పుడు తన కుమారుడికి నామకరణం చేయమని వేడుకోగా, అప్పుడు తమల పెద్దిసాలు చింతల కింద జన్మించాడు కాబట్టి ఇతడికి ఆదిచింతలామునిరంగడని పేరుపెట్టిందట. అప్పటి నుంచి మానవునిగా తిరుమలా స్వామి-తోడలక్ష్మమ్మలకు శ్రీమహావిష్ణువు ఆదిచింతలా మునిరంగస్వామి అను పేరుతో భూలోకంలో వెలిసినట్టు పురాణాలు చెబుతున్నాయి. బాలునిగా జన్మించిన శ్రీమహావిష్ణువు మలదకల్‌లో తన మహిమలు చూపి చిన్నతనంలోనే ఆదిదేవుడైన ఆదిచింతలా ముని అందరి మనస్సును ఆకర్శించారు. ఆదిచింతలామునిరంగడుగా బాలుని రూపంలో ఉన్న శ్రీమహావిష్ణువు భూలోకంలో పాపాత్ముల్ని శిక్షించేందుకుగాను తన పట్ల అమితమైన ప్రేమను కల్గిన తల్లితండ్రులను వీడాలనే నెపంతో అల్లరి చిల్లరగా వ్యవహరిస్తూ గోపకాంతలను వేధిం చేవాడట. అప్పుడు గోపకాంతుల తల్లితండ్రులు ఆదిచింతలామునిరంగడిని శిక్షించక తప్పదని తలచి తిరుమలాస్వామి పిడిబాకుతో పొడిచేందుకు యత్నించగా, అప్పుడా బాలుడు రివ్వున ఆకాశానికెగిసి, తనకు జన్మనిచ్చిన మీరు ధన్యులని పలికి తాను లోకభారాన్ని తగ్గించేందుకు అవతరిం చిన శ్రీమహావిష్ణునని తల్లితండ్రులైన తిరుమలాస్వామి-తోడలక్ష్మమ్మలకు చెప్పాడట ఆదిచింతలామునిరంగస్వామి. సోమనులబావి వద్ద నల్లారెడ్డికి అగుపించాడట చింతలామునిరంగడు. అచ్చమాంబ కుమారుడైన నల్లారెడ్డి తమ వద్ద మూడు లేగలను తోడుకుని సోమనులబావి వద్దకి వెళ్ల గా అక్కడ ఆదిచింతలాముని దీనంగా కూర్చుని ఉంటాడట. అచ్చమాంబ ధీనంగా ఉన్న బాలుని చూచి ఎవరు నీవని ప్రశ్నించిందట. అప్పుడు ఆదిచింతలాముని తాను నిరుపేదదాసరివాడినని, తనకు ఈ భూలోకంలోనా అనువారు ఎవరూలేరని పలుకగా, అచ్చమ్మ తన వద్ద ఉన్న మూడు లేగలను కాయమని అడిగిందట. అందుకు మిక్కిలి సంతసించిన ఆదిచింతలామునిరంగస్వామి ఆ మూడు లేగలను సూర్యకొండలకు తోడ్కెళ్లి అక్కడ తన మహిమతో మూడు లేగలను మూడొందల లేగలుగా మార్చాడట. మూడొందల లేగలకు గడ్డి కోసం వెళ్లాడట. అయితే చింతలయ్య మూడు లేగలను తీసుకుని వెళ్లి ఇంటికి రాలేదని, వెతకమని తన కుమారుడైన నల్లారెడ్డిని పంపిందట. అక్కడ చింతలముని గడ్డివాములపై పవళిస్తాడట. అప్పుడు 12పడగల ఆదిశేషుడు చింతలామునిరంగస్వామికి గొడుగు పడతాడట. ఇది చూసిన నల్లారెడ్డి ఆశ్చర్యం చెంది మునిరంగడి కాళ్లమీద పడి తాను మునిరంగస్వామినిదాసరి చంతలమునిగాడంటూ దూషించానని, తప్పును క్షమించమని నల్లారెడ్డి ఆది చింత లాముని కాళ్లపై పడి తనను శిష్యుడిగా చేర్చుకోమని ప్రాధేయపడతాడట. అప్పుడు చింతలామునిరంగస్వామిగా భువిలో అవతరించిన శ్రీమహావిష్ణువు, నల్లారెడ్డి అవతారంలో ఉన్న పరమేశ్వరుని కరుణించి తన శిష్యుడిగా చేర్చుకుంటాడట. ఇలా విష్ణు-ఈశ్వరులు భూలోకంలో ఆదిచింతలామునిరంగడు-నల్లారెడ్డిరూపంలో అవతరించి భూభారాన్ని తగ్గించేందుకు ప్రయత్నించారట. ఆదిచింతలాముని రంగస్వామిగా శ్రీమహావిష్ణువు భూలోకంలో చూపిన మహిమలు చూపి మానవులకు సత్యం చూపించారట. మల్దకల్ నుంచి తన మహిమను బుద్ధాపురం((భూత్పూర్)లో వెలసి భక్తులకు దర్శనమిస్తున్నాడు మునిరంగస్వామి.

**మునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు**

17న (సోమవారం)స్వామివారి ఊరేగింపు, 18న (మంగళవారం) రథోత్స వం(తేరు), 19న (బుధవారం) శకటోత్స వాలు(బండ్లు), 20న (గురువారం)పుట్టసేవ, 21న(శుక్రవారం)స్వామివారి ఉత్స వాలు, 22న (శనివారం) కల్యాణోత్స వం, 23న (ఆదివారం) పల్లకిసేవ, 24న (సోమవారం) అపభృత అభిషేకం ముగింపు ఉంటుంది. వారం రోజుల అనంతరం సోమవారం రాత్రి స్వామి వారిని ఊరేగింపు ఉంటుంది.



స్వామివారి రథోత్సవం (తేరు)

# మాకు న్యాయం చేయండి

**గద్వాల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గత సంవత్సరం జనరల్ నోటిఫికేషన్ నర్సింగ్ ఆఫీసర్స్ జనవరి 29వ తారీఖున 2024లో ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా రెగ్యులర్ జాబ్స్ రావడంతో అప్పటివరకు కాంట్రాక్టు గాని, ఔట్సోర్సింగ్ గాని, స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న వారిని టర్మినేషన్ చేయడం జరిగింది. అందుకు రాష్ట్రంలో ఉండే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ కలిసి హెల్త్ కమిషనర్ ఆఫీస్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్, హెల్త్ మినిస్టర్ ని కలవడం జరిగింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ21 ఫిబ్రవరి 2024న ఒక సర్కులర్ అన్ని జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగింది. త్వరలో రాబోయే కాంట్రాక్ట్ జాబుల్లో గాని, ఔట్సోర్సింగ్ జాబుల్లో గాని, రెగ్యులర్ స్టాఫ్ రావడం వల్ల ఉద్యోగాలు కోల్పోయిన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, కరోనాలో చేసినటువంటి ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆసర్కులర్ యొక్క సారాంశం ఈ విషయాన్ని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌కి, అదనపు కలెక్టర్‌కి, డీఎంఈ ప్రిన్సిపాల్‌కి, డిఎంఅండ్‌హెచ్ఓకి హాస్పిటల్స్ సూపరింటెంట్‌కి మావిన్నపం తెలియజేయడం జరిగింది. అందుకు వారు స్పందిస్తూ రాబోయే ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ జాబుల్లో మీకు ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ గత సంవత్సరం జూన్ 28తారీకున 2024 ఎన్‌హెచ్ఎం స్టాఫ్ నర్స్ నోటిఫికేషన్ రావడం జరిగింది. ఈ నోటిఫికేషన్ లో ఎక్స్‌పిరియన్స్ కలిగిన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధులు నిర్వర్తించిన కరోనాలో కూడా విధులు నిర్వహించిన మాకు ప్రాధాన్యత ఇవ్వ కుండా, రోస్టర్ విధానం అని చెప్పి ఎలాంటి అనుభవం లేని స్టాఫ్ నర్స్ రాత్రికి, రాత్రి ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరిగింది. ఈ విషయంను డిఎంహెచ్ఓ , కలెక్టర్ పట్టించుకోకుండా మాకు ఆన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# గుండాల బ్రహ్మోత్సవాలకు ఎంపీకి ఆహ్వానం



ఎంపీకి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** గుండాలలో వెలసిన శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 26తేది నుండి నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొనాలని దేవాలయ కమిటీ చైర్మన్ సందీప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. మోతీలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్‌రెడ్డితో కలిసి దేవాలయ కమిటీ ఆదివారం ఎంపీ మల్లురవిని అర్చకులు మంత్రోచ్ఛారణలతో సన్మానించి ఆహ్వాన ప్రతికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తక్కళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కమిటీ సభ్యులు కొమ్ము అంజయ్య, అర్చకులు నరహరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన నాయకులు

**బిజినేపల్లి, ఫిబ్రవరి16ప్రభాతవార్త:** మండలంలోని అల్లీపూర్, మమ్మాయిపల్లి, బిజినపల్లి గ్రామాల్లో పలు వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పులేందర్ రెడ్డి, నాయకులు శేఖర్‌రావు, చిన్నారెడ్డి, శ్రీశైలంరెడ్డి, రవీందర్‌రెడ్డి, కృష్ణవంశీ నాయక్, జగదీష్ తదితరులున్నారు.

**ఇటిక్యాల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన బుచ్చయ్య చారి కుమారుడు సురేష్, అనూషల వివాహం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో జరిపించగా ఆ వివాహానికి కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట బీచుపల్లి, రాజశేఖర్ యాదవ్, ప్రతాప్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**ధన్వాడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నేడు అనగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన సందర్భంగానారాయణపేట జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు యస్. రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం నేడు ఉదయం 10:00 గం. లకు ధన్వాడ మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించబడును. స్థానిక శివాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కటింగ్ చేసి తర్వాత మొక్కలు నాటే కార్యక్రమం, తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. పెద్ద ఎత్తున బిఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పార్టీ అనుబంధవిభాగం నాయకులుఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల్ టిఆర్‌ఎస్ అధ్యక్షులు వెంకటరామరెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

■ డిఇఓ రమేష్ కుమార్ ■ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం



ఉపాధ్యాయులైన విద్యార్థులతో డీఈఓ ఏ.రమేష్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:** విద్యార్థులకు విభిన్న నైపుణ్యాలను పెంపొందించడానికి అవకాశాలను పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు కల్పిస్తూ కమ్యూనికేషన్, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకతతో కూడిన నాయకత్వ లక్షణాలు వారి భవిష్యత్తు జీవిత విజయానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని నాగర్‌కర్నూల్ విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. కలెక్టర్‌గా ఎం యశ్వంత్, డీఈఓగా ఐ.రామ్ చరణ్, ఎంఈఓగా బి.విజయ్ కుమార్, ఎయంఓగా ఏ.శివమణి, యస్ఓగా. సైదులు, బి.చరణ్‌లు వ్యవహరించగా, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తల్లిదండ్రులు లేని అనాధ విద్యార్థులే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతుంటారని, వారి అవసరాలను గుర్తించి సిబ్బంది ఎల్లవేళలాపని చేయాలని సూచించారు. విద్యార్థులకు చిన్నతనం, పాఠశాల స్థాయి నుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు. తద్వారా మనం వారిని మంచి నాయకత్వ లక్షణాలు, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దగలుగుతామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, యుఆర్ఎస్ ప్రిన్సిపల్ వి.రాధా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి మార్గదర్శనం ఖురాన్

- మాతృభాషలో ఖురాన్ అనువాదాన్ని చదవాలి
- మౌలానా ఖాజి హఫీజ్ అల్హా అమీర్ శర్ఫీ



మాట్లాడుతున్న మౌలానా ఖాజి హఫీజ్ అల్హా అమీర్ శర్ఫీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** పవిత్ర ఖురాన్‌ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని, శాస్త్ర సాంకేతిక రంగాల బండాగారం ఖురాన్ అని జామే నిజామియ అరబీ యూనివర్సిటీ మౌలానా ఖాజి హఫీజ్ అల్హా అమీర్ శర్ఫీ అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మదర్సా ఇస్లామియా ఫజల్ ఉల్ ఉలూమ్ అరబీ పాఠశాల 30వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక బోధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన సమగ్ర సమాచారంపవిత్ర ఖురాన్‌లో ఉందన్నారు. నేడు ప్రపంచంలోని శాస్త్రవేత్తలు అందరూ ఖురాన్‌లో ఉన్న అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తూ విజయం సాధిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ మాతృ భాషలలో అనువదించబడిన పవిత్ర ఖురాన్‌ను విధిగా చదవాలని పిలుపునిచ్చారు. మదర్సా ఇస్లామియా ఫజల్ ఉల్ ఉలూం స్థాపించి 30 ఏళ్ల పూర్తి చేసుకుని వార్షికోత్సవం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఇప్పటివరకు 86 మంది హఫీజ్‌లను తీర్చి దిద్దరని, మరో ఇద్దరు ఆలిం కోర్స్ పరీక్షలు రాయడం ఈ పాఠశాలలో చదివిన పిల్లలు అందరూ సమ సమాజ స్థాపన కోసం ఇస్లాం ధర్మ పరిరక్షణ కోసం తద్వారా వీరి కోసం శ్రమపడిన ప్రతి ఒక్కరికి అల్లా కృప ప్రధానంగా వీరి తల్లిదండ్రులకు స్వర్గలోక ప్రాప్తి కలగడానికి హఫీజ్‌లు బాటలు వేస్తారన్నారు. ఈఅరబ్బీ పాఠశాలను మరింత అభివృద్ధి చేసే విధంగా కమిటీ ముందుకు సాగాలని, అందుకు అల్లా పూర్తి మద్దతు ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఖురాన్ కంఠస్థం చేసిన హఫీజ్‌లనుఆయన అభినందించారు. పాఠశాల వార్షికోత్స వం అబ్దుల్లా ఖాన్ అధ్యక్షతన పాఠశాల ప్రధాన కార్యదర్శి సయ్యద్‌రఫీయోద్దీన్ పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో ముషా విరత్ కమిటీ ఉపాధ్యక్షుడు, మీలాద్ కమిటీ అధ్యక్షుడు షేక్ యాకుబ్ బావజీర్, హఫీజ్ మొహమ్మద్ ఇర్షాద్ ఆలం, కమిటీ సభ్యులు ముస్తాఖ్ అహ్మద్, అబ్దుల్ అలీం, మహమ్మద్ యూసుఫ్, సయ్యద్ అహ్మద్, ఇస్మాయిల్ ఖాన్, మహమ్మద్‌ఖాజా, అరిఫ్ హుస్సేన్, సమద్, మునవ్వర్, తాహేర్‌లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



**ఆత్మకూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని తిప్పడం పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించ నున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మక్తల్ నియోజకవర్గం బిజెపి నాయకులు కంబాలపురం రాము ఆదివారం రోజు భూమి పూజ నిర్వహించారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ఎంపీ నిధుల నుండి తిప్పడంపల్లి గ్రామానికి ఐదు లక్షల రూపాయలను కేటాయించడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టేందుకు తీర్మానించగా ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కంబలాపురం గ్రామం మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లో ఎంపీ సహకారంతో అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు అధికార పార్టీకి అన్ని విధాలుగా తోడ్పాటు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ రేచింతల శ్రీనివాస్, ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షుడు భూపాల్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శులు ఎద్దుల రాజు, ఎల్లన్న, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజులు అన్ని రంగాల్లో రాణించాలి

**బిజినేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** ముదిరాజులు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో రాణించాలని నాగర్ కర్నూల్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గంగనమోని కిరణ్ అన్నారు. మమ్మాయిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మత్స్యకారుల కమ్యూనిటీ భవనానికి ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముదిరాజుల జీవన శైలిలో కొంత మేరకు మార్పులు వస్తున్నవి అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో మాత్రమే ముదిరాజులకు వృత్తి మత్స్యకారులుగా అధికారిక గుర్తింపు ఇచ్చారన్నారు. ముదిరాజులకు రాజ్యాంగబద్ధంగా దక్కవలసిన రిజర్వేషన్ లభించడం లేదనే నిరాశ ఉందన్నారు. ముదిరాజ్ కులస్తులకు ఎల్లవేళలా అండగా నిలబడతాననివారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాయినోల్ల బాలరాజు గౌడు ,భాస్కర్ ,అనిల్ గౌడ్, సత్యం, నరేందర్ గౌడ్, గ్రామ ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ భవనానికి నగదు అందజేస్తున్న కిరణ్

## రైతు ధర్నాకు పెద్ద ఎత్తున తరలాలి

### - మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణం వద్ద ఈనెల 18న చేపట్టనున్న రైతు ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు ఆమనగల్లు వద్ద ధర్నాకార్యక్రమా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. రైతు ఆత్మీయ భరోసాపేరుతో నిర్వహిస్తున్నకార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారని తెలిపారు. ఆయనవెంట బీఆర్ఎస్ నాయకుడు నాగిరెడ్డి ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి ఉత్సవాలు ప్రారంభం



చౌడేశ్వరి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మర్రి

**బిజినేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని యాదవుల కులదైవమైన చౌడేశ్వరి ఉత్స వాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు గంగ స్నానం గంపలతో ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్స వాల్లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పులేందర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మహేశ్వర్‌రెడి, సురభి శేఖర్ రావు, వంశి నాయక్, శ్రీశైలం, యాదవ కులస్తులు పాల్గొన్నారు.

## నూతన ప్రతిష్టాపన విగ్రహాల ఊరేగింపు

**కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామంలో ఆదివారం సాయంత్రం మేళా తాళాలతో నూతనంగా ప్రతిష్టించే విగ్రహాల ఊరేగింపు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం నూతన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభం ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం భక్త బృందం, గ్రామస్తులు తెలిపారు. చూట్టు పక్కల గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి కృప ఆశీస్సులు పొందాలని, భక్తులకు తీర్థ ప్రసాదాలు బోజన ప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు భక్త బృందం సభ్యులు తెలిపారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి ఘన స్వాగతం



ప్రజలకు అభివాదం చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**అమరచింత, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీకి అమరచింత పట్టణ సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సభకు విచ్చేసిన జాన్ వెస్లీ ఆదివారం సిపిఎం శ్రేణులు పటాకులు కోలాటం, డప్పులతో పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన సన్మాన సభలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, సిపిఐ, టిఆర్ఎస్, సిపిఎంఎల్ మాస్‌లైన్ ప్రజలు భారీగాపాల్గొని ఆయనకు సన్మానం చేశారు. అమరచింత సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జాన్ వెస్లీకి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## నేడు కేసీఆర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**జడ్చర్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినోత్స వం సందర్భంగా నియోజకవర్గంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించాలని మహబూబ్ నగర్ బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో దవాఖానలు, ఆలయాల ఆవరణలో మొక్కలు నాటడం, వృద్ధులకు పండ్లు పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఊర్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో ఊర్కొండపేట శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో కెసిఆర్ పేరు మీద అర్చన అభిషేకం ప్రత్యేక పూజలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కేసీఆర్ పేరు మీద ప్రతిఒక్కరూ మొక్కలు నాటేకార్యక్రమం ఉంటుందన్నారు. నవాబుపేట మండలంలోని ప్రభుత్వ దవాఖానఆవరణలో మొక్కలు నాటడం, వృద్ధులకు పండ్లు పంపిణీ చేపట్టనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు మడేమోనినర్సింహులు తెలిపారు. అదేవిధంగదా రాజాపూర్ లో భారీ కేక్ కటింగ్‌తోపాటు పండ్లపంపిణీ కార్యక్రమంల చేపట్టనున్నట్లు పార్టీమండలాధ్యక్షుడు మేకల శ్రీశైలంయాదవ్ తెలిపారు.

## సీనియర్ మెట్ల సమస్యల పరిష్కారానికి వినతి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** సీనియర్ మేట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిఆర్డిఓ చిన్న ఓబులేష్‌కి వినతిపత్రం అందించారు. కల్వకుర్తి కస్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మేట్లు కలిసి విన్నవించారు. సీనియర్ మేటుగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ మేట్లకు కనీస గుర్తింపు లేదని, ఉపాధి హామీ పనికి సంబంధించిన ప్రతి పనిని అనగా ఎన్ఎమ్ఎమ్ఎస్ తోపాటు ఇతర పూర్తి పనులు సీనియర్ మేట్లు చూసుకుంటున్నారు. వెల్దండ మండలంలో 22 నూతన గ్రామ పంచాయతీలు ఏర్పడినప్పటి నుండి తామే చూసుకుంటునామని తెలిపారు. కావున ప్రభుత్వం గుర్తించి ఇప్పటికైనా కనీస వేతనం అందజేసి సీనియర్ మెట్లను అదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెల్దండ మండల సీనియర్ మేట్ల సంఘం అధ్యక్షుడు రామచందర్, చిన్న భాస్కర్ రామార్జున్, లక్ష్మీపతి, నరసింహ, నరేష్, కృష్ణయ్యతోపాటు కల్వకుర్తి, ఉర్కొండ, వంగూరు మండలాల సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన నాయకులు

**గద్వాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు శనివారం పలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. గద్వాల నియోజకవర్గం ధరూర్, కేటి.దొడ్డి, గద్వాల మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట, డి.శేఖర్ నాయుడు, తిరుమలేష్, గంజిపేట రాజు, శ్రీరాములు, వెంకటేష్‌నాయుడు, వీరేష్‌గౌడ్, జగదీష్, శ్రీనివాసులు, సుధాకర్, ఆంజనేయులు, పరుశురాం, రమేష్, ఆంజనేయులు, మధు కుమార్, కామేష్ తదితరులు ఉన్నారు.

# సమాజంలో మార్పు రావాలంటే పాలకులలో మార్పు రావాలి



సగర శంఖారావ సభలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ కోసం చట్టాలు చేయాల్సి న అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో రాష్ట్రాలు రిజర్వేషన్ కోసం పనిచేస్తే కేంద్రం చేయాల్సి న పనిని ఽకేంద్రాలు చేస్తే బాగుటుందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా పాలఽకుల వ్యవహారం ఉందని, ఇదే విధానం కొనసాగితే మరో వందేళ్లైన పేదలకు న్యాయం జరగదన్నారు. సమాజంలోమార్పు రావాలంటే పాలకుల్లో మార్పు రావాల్సి న అవసరం ఎంతైన ఉందన్నారు. స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్స రాలు పూర్తైన నేటికి రిజర్వేషన్లు, నిధుల కోసం బీసీ కులాలు పోరాటాలు చేయాల్సి న అవసరం రావడం పట్ల ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని జూపల్లి పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం ప్రజల్లో విప్లవ చైతన్యం రావాల్సి న అవసరం ఉందన్నారు. ఆకలి, పేదరికం సమాజంలో ఉంటే ఇలాంటి డిమాండ్స్ సర్వసాధారణమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి గురుకుల పాఠశాలలు ఉంటే అందులో కేవలం 4లక్షల మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారన్నారు. మరో 20 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే 40 లక్షల మంది ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. కాయ కష్టం చేసి కార్పొరేట్ సంస్థలకు డబ్బు కట్టబెడుతున్నారన్నారు. 4 లక్షల ఉద్యోగాలు ప్రభుత్వం కేటాయిస్తేలక్షలాది ఉద్యోగాలుప్రైవేటు సెక్టార్‌లో పొందుతున్నారన్నారు. చదువు, రిజర్వేషన్లు రెండు అవసరమని, విద్యను బలోపేతం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు సమాజంలో అసమానతలు తొలుగుతాయన్నారు. క్యాబినేట్‌లో చర్చించి సగరులు తమ ముందు ఉంచిన డిమాండ్లకు న్యాయం చేస్తామని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడంలో 77 సంవత్స రాలు గడిచిన నేటికి పేదరికం అలాగే ఉందన్నారు. 77 సంవత్స రాల కాలంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చదివిన వారు చట్టసభల్లో రాలేదని స్పష్టమవుతుందన్నారు. ఆకలి, దుఖం ఉన్న వారికి అధికారం వస్తే ఎలా ఉంటుందోఆ అధికారం అనుభవించిన వారికి తెలుస్తుందన్నారు. తాను బీసీ బిడ్డగా ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో 250 బీసీ గురుకులాలను స్థాపించామన్నారు. రాజ్యాం, రాజ్యాంగం అగ్రవర్ణాలకు అవసరం ఉండదని, పేదరికంలో మగ్గుతున్న బీసీ బిడ్డలకు రాజ్యాం, రాజ్యాంగం అవసరమన్నారు. సమాజంలో సమానత్వం రానంత వరకు దేశం అభివృద్ధి చెందదన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత చరిత్ర చదివితే రాజులు, చక్రవర్తులు అంతా బహుజనులేనని, అయినా నేటికి ఆబహుజనుల బ్రతుకులు దుర్భరంగా మారాయన్నారు. బీసీ కులాలలో చైతన్యం రానంత వరకు హక్కుల కోసం పోరాటాలు చేయాల్సి ఉంటుందన్నారు. స్వాతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు ఓట్లు వేసి తమ హక్కుల కోసం అడుక్కోవాల్సి న దుస్థితి నెలకొందన్నారు. మన బ్రతుకులు మార్చే ఓటు అనే ఆయుధం మన వద్దే ఉంచుకొని ఇతరులకు అధికారం కట్టబెట్టి అడుక్కోవాల్సి న దుస్థితి నెలకొందన్నారు. దున్న పోతుకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండిన చందంగా తమ బ్రతుకులు మారాయన్నారు. దేశం మొత్తంలో 80 కోట్ల మంది బీసీలు రాష్ట్రంలో 2కోట్ల జనాభా ఉన్న మన రాతలను మార్చుకోకుండా అడుక్కునే పరిస్థితి ఎందుకు వచ్చిందో తెలుసుకోవాలన్నారు. సగరుల జనాభా లక్షల్లో ఉన్న ఐక్యత లేకపోతే హక్కులు దక్కవన్నారు. బీసీలకు అన్యాయం జరుగుతుందని హక్కుల కోసం ఉద్యమించాల్సి న అవసరం ఉందన్నారు. సగరుల శక్తి గొప్పదని, రాష్ట్ర జనాభాలో అత్యధికఆదాయం ఇచ్చేది నిర్మాణ రంగమని, అది సగరుల నుంచే వస్తుందన్న విషయాన్ని పాలకులు మరువరాదన్నారు. తమ ప్రభుత్వ హయంలో కోకాపేట్‌లో కోట్లాది రూపాయలు విలువ చేసే 2 ఎకరాల భూమిని సగరులకు అందించడం జరిగిందన్నారు. బీసీలను మోసం చేయాలని చూస్తే మరో ఉద్యమానికి సన్నద్ధమై మోస చేసే పార్టీలకు బుద్ధి చెబుదామన్నారు. రాజకీయ అధికారం లేకుంటే హక్కులను సాధించుకోవడం సాధ్యం కాదన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ సగరులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సగర శంఖారావానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పర్యవేక్షించారు. అంతకు ముందు అపర భగీరథుడు చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. బహిరంగ సభలో ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సగర కార్పొరేషన్ మాజీ చైర్మన్, జర్నలిస్ట్ ఆస్కాని మూరుతి సాగర్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కవి గాయకుడు వేపూరి సోమన్న, సగర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాండ్ల శ్రావంతి సగర, బీఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, దళిత నాయకులు వంకేశ్వరం నిరంజన్, జెట్టి ధర్మరాజు, రాష్ట్ర సగర సంఘం నాయకులు బంగారు నరసింహ, గోవర్ధన్ సగర, వకులాభరణం కృష్ణమోహన్, బీజేపీ నాయకులు దీలిప్‌చారి, జిల్లా సగర సంఘం యువజన అధ్యక్షులు వావిలాల రాకేష్ సాగర్, సగర సంఘం జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



సగర శంఖారావ సభకు హాజరైన సగరులు



అపర భగీరథుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పలువురు నాయకులు

## రైతు దీక్ష కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం

### -బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్



మాట్లాడుతున్న బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీన ఆమనగల్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్న రైతు దీక్షను విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షులు గణేష్ పిలుపు ఇచ్చారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని, దానికోసం అందరం కలిసి మెలసి ముందుకు వెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంవెంటనే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఎగ్గొట్టిన 3 పంటల రైతుబంధు ఇవ్వాలని అన్నారు. పాల ఉత్పత్తి దారులకు పాల బిల్లులు ఇవ్వాలి, వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల వరకు ఋణ మాఫీ చేయాలి, రైతు బీమా పథకం అమలు చేయాలి, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాలు, యువకులతో, రైతులతో పెద్ద సంఖ్యలో ఆమనగల్ పట్టణంలో రైతు దీక్షను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు రమేష్‌గౌడ్, శేఖర్, కృష్ణ, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ స్పోర్ట్స్ మీట్ 2025 విజేతలకు బహుమతులు ప్రదానం




విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణ కేంద్రంగా పలు రకాల క్రీడా పోటీలునిర్వహించారు. పోస్టల్ ఉద్యోగులకు చెస్, బాడ్మింటన్, క్రికెట్ టోర్నమెంట్లు పోటీలను నిర్వహించారు. పోస్టర్ క్రీడా పోటీలు ఆదివారం ముగిశాయి. చివరి దశలో భాగంగా విజేతలకుప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి డివిజన్ సూపరిండెంట్ భూమన్న హాజరయ్యారు. టోర్నమెంట్లో విజేతగా నిలిచిన కేశంపేట్ ప్రాంత ఎంప్లాయ్ బాలు, అదేవిధంగా బ్యాడ్మింటన్ టోర్నీలో విజేతగా నిలిచిన కల్వకుర్తి ప్రాంత ఎంప్లాయిస్ సామా బ్రదర్స్ కి మరియు క్రికెట్ టోర్నమెంట్లో విజేతలైన గరుడ వనపర్తి ప్రాంత ఎంప్లాయిస్అలాగే వండర్స్ రన్నర్స్ అయినా వంగూరు వారియర్స్ ప్రాంత ఉద్యోగస్తులకి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా భూమన్న మాట్లాడుతూ నిరంతరం ఉద్యోగ బాధ్యతల్లో ఆన్న పోస్టల్ ఉద్యోగులకు క్రీడలు కొంత ఆహ్లాదత కలిగించిందని ఆయన పేర్కొన్నారు.

## కొడంగల్ గడ్డపై కాషాయ జెండా ఎగరేద్దాం

**మద్దూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ భరోసానిచ్చారు. కొడంగల్ నియోజకవర్గం మద్దూర్‌లో ఎంపీ అరుణ పర్యటించారు. మాజీ ఎంపిటిసి వెంకటయ్య ఇంట్లో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీని కలిసి తమ సమస్యలపై మద్దూర్, కొత్తపల్లి, కోస్గి పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించి అనంతరం మాట్లాడారు. మీ సమస్యలు పరిష్కరిస్తానని భరోసా కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సగర సంఘం శంఖారావం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వెళ్తున్న మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులుఈటెల రాజేందర్‌కు కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, నాయకులు బోడ నరసింహ, నరెడ్ల శేఖర్ రెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు బాబీ దేవ్, రవి గౌడ్, సురేందర్ గౌడ్, వివేకానంద, గంగాధర్, కృష్ణారెడ్డి, విజయ్, నరేష్ గౌడ్, శ్రీధర్, శ్రీకాంత్, చింటూ, సాయి, బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్, సదానందం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం..

### - మన మహబూబ్‌నగర మహానగరోత్సవం ముగింపు వేడుకలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




ముగింపు వేడుకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ గా మారిన మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థను అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అత్యుత్తమంగా తీర్చి దిద్దేందుకు కృషి చేయనున్నట్లు మహబూబ్‌నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర నగరం లోని శిల్పారామం లో మూడు రోజుల పాటు నిర్వహించిన మన మహబూబ్ నగర్ మహా నగరోత్స వం ముగింపు కార్యక్రమానికి శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధికి అందరి సహకారం కావాలని అన్నారు. త్వరలో ఒక వారం రోజుల పాటు నగరం లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నగరంను పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమం లో సుమారు 22 వేల మంది నగర ప్రజలు సందర్శించారని అన్నారు. ఈ మూడు రోజులు చిన్నారులు తమ టాలెంట్ ను ప్రదర్శించారు. టాలెంట్ వేదిక, శిల్పారామం ను రానున్న రోజుల్లో ఎంటర్టైన్మెంట్ కం లెర్నింగ్ కంకల్చరల్ జోన్‌గా రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో మూవీ టైం..

- ఉత్సాహంగా మహా నగరోత్సవ వేడుకలు
- ఉల్లాసంగా..ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాలు
- పెద్ద ఎత్తున హాజరైన నగరవాసులు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:** మహా నగరోత్స వ ఉత్స వాలు మూడోరోజు ఉత్సాహంగా కొనసాగాయి. మన మహబూబ్‌నగర్ మహానగరోత్స వాలు మహబూబ్‌నగర్ శిల్పారామంలో శుక్రవారంవారం ప్రారంభం కాగా ఆదావారంతో ముగిశాయి. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా ఏర్పాటుఅయిన సందర్భంగా శిల్పారామంలో పలు సాస్కృతిక కార్యక్రమా లు, మార్కెట్ స్టాల్‌లు ఏర్పాటు, ప్రభుత్వ స్టాల్‌లు, ఫన్ గేమ్స్ నిర్వహించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఓపెన్‌ఆడిటోరియంలో నిర్వహించారు. మహబూబ్ నగర్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎన్నో సంవత్స రాలుగా మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్‌నగర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషితో మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌గా ఏర్పాటు కావడంతో స్థానిక ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇక మహబూబ్‌నగర్ మహానగరంగాఏర్పాటు కానుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం సీతారామం మూవీని ప్రదర్శించారు. నగర ప్రజలు భారీగా తరలివచ్చి సినీమాను తిలకించారు.



మహబూబ్‌నగర్ ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి మూడు రోజులుగా సాయంత్రం సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఉత్సాహంగా గడిపారు.